నమస్తే తెలంగాణ

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

సుబేదారి,అక్టోబర్ 6 : హత్య కేసులో నిందితుడిని హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. గతనెల 11న హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని అశోకా జంక్షన్–యూనియన్ బ్యాంకు సమీపంలో కార్మికుడు రాయపురకు చెందిన ఎంజాల శివను హత్యచేసిన ఘటన తెలిసిందే. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు శివను హత్యచేసిన నిందితుడు పాల్తియా రమేశ్‌ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# రజకుల అభ్యున్నతికి అత్యాధునిక భవనం

### పద్మాక్షి రోడ్డులో ప్రారంభించిన ఐటీ మంత్రి కేటీఆర్

న్యూశాయంపేట, అక్టోబర్ 6 : రజకుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ నిధులు కేటాయించి నిర్మించిన భవన నిర్మాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పురపాలక, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ సూచించారు. శుక్రవారం గ్రేటర్ 31వ డివిజన్‌లోని పద్మాక్షి రోడ్డులో రూ.5కోట్ల79లక్షలతో నిర్మించిన కేసీఆర్ భవన్ (రజక భవన్)ను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీలు పసునూరి దయాకర్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా రజకులకు అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీ కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రజక భవన్ చైర్మన్ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, చీకటి శారదాఆనంద్, బస్వరాజు కుమారస్వామి, జనరల్ సెక్రటరీ డాక్టర్ మధుచందర్, కోశాధికారి చిట్యాల భిక్షపతి, ఉపాధ్యక్షుడు సాంబరాజు అంక య్య, కొడల్లి రాంచదర్, చీకటి ప్రకాశ్ పాల్గొన్నారు.



కేసీఆర్ భవన్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



మడిపల్లెలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- ప్రతి పల్లెను సిటీని తలపించేలా తయారు చేస్తా
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- రూ.12.70కోట్లతో అనంతసాగర్, మడిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బతుకమ్మ చీరెలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

హసన్‌పర్తి, అక్టోబర్ 6 : నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సూచించారు. శుక్రవారం అనంతసాగర్, మడిపల్లి గ్రామాల్లో రూ.12.70కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే రమేశ్‌కు మహిళలు కోలాటాలతో, పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అధిక నిధులు వెచ్చించి గ్రామాలను సిటీని తలపించేలా తయారు చేస్తానని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటుతోపాటు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్, డంబెల్స్‌ను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. అన్ని మతాలకు సమప్రాధాన్యతనిస్తూ అన్ని పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు తర్వాత జరిగిని అభివృద్ధి మన ముందు కనిపిస్తుందని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలన్నారు. అభివృద్ధి చేస్తున్న మీబిడ్డ అరూరి రమేశ్‌ను మూడోసారి అధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. బతుకమ్మ పండుగను ప్రతి ఆడబిడ్డ ఆనందోత్సాహంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ కానుకగా చీరెలు పంపిణీ చేశారని సూచించారు.

అనంతరం మడిపల్లిలో కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావులా లలితాయాదవ్, ఎంపీపీ సునీ త, వైస్‌ఎంపీపీ బండర త్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునిత, పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, సర్పంచులు బం డ అమితాజీవన్‌రెడ్డి, చిర్ర సుమలతావిజయ్, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు బండి రజినీకుమార్, మండల యూత్ అ ధ్యక్షుడు ఎంపీటీసీ ఇంద్రయ్య, ఏపీవో విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రంజిత్ పాల్గొన్నారు.

### ఆరుట్ల శ్రీనాథచార్యులుకు సత్కారం..

గ్రేటర్55 డివిజన్ పరిధిలోని భీమారంలో అర్చకుడు ఆరుట్ల శ్రీనాథచార్యులుకు అర్చక పౌరోహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్న సందర్భంగా ఇటీవల జ్యోతిష్య విజ్ఞాన సంస్థ గౌరవ డాక్టరెట్‌ను ప్రదానం చేయగా శుక్రవారం ఎమ్మెల్యే రమేశ్ ఆలయానికి వెళ్లి శ్రీనాథచార్యుల్ని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితావెంకటేశ్వర్లు, 55డివిన్ అధ్యక్షుడు అటికం రవీందర్, యూత్ అధ్యక్షుడు సాయి, రాయికంటి సుధాకర్ ఉన్నారు.

## కేశవరావు నివాసంలో మంత్రి కేటీఆర్ లంచ్..

సుబేదారి,అక్టోబర్ 6 : ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం వరంగల్ నగర పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకుడు కేశవరావు నివాసంలో మంత్రి కేటీఆర్ లంచ్ చేశారు. మంత్రి కేటీఆర్‌తో కలిసి ఉమ్మడి జిల్లాలకు చెందిన ఇద్దరు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, ఎంపీ కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేశ్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి భోజనం చేశారు. భోజన అనంతరం అక్కడి నుంచి వరంగల్‌కు బయలుదేరి వెళ్తున్న క్రమంలో మంత్రి కేటీఆర్ పలువురినుంచి వినతిపత్రాలు స్వీకరించారు. న్యాయవాదులు, కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు, వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రాలు అందజేసి వారివారి సమస్యలను విన్నవించారు.



భోజనం చేస్తున్న మంత్రి కేటీఆర్

## క్రీడలతోనే ఆత్మస్థైర్యం : కల్నల్ అజయ్‌నంద్ ఖందురీ



క్రీడలను ప్రారంభించి మాట్లాడుతున్న కల్నల్ అజయ్‌నంద్ ఖందురీ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6: క్రీడలతో ఆత్మసైర్యం పెంపొందుతుందని కల్నల్ అజయ్‌నంద్ ఖందురీ తెలిపారు. లాల్‌బహదూర్ కాలేజీలో ఎస్‌జీఎఫ్ అండర్–19 విభాగం వరంగల్ జిల్లాస్థాయి బాలబాలికల సెలక్షన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. మూడోరోజు జిల్లాస్థాయి పోటీల్లో వివిధ కళాశాల నుంచి 437మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅథితిగా పాల్గొన్న కల్నల్ అజయ్‌నంద్ ఖందురీ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటమిలను సమానంగా భావించాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాల్లన్నారు. ఈ క్రీడలు నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్‌ఐ అండర్–19 బృందానికి అభినందనలు తెలిపారు. ఏవీవీ వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాక మనోహర్‌బాబు మాట్లాడుతూ ఆటలు శారీర దృఢతావన్నిస్తాయన్నారు. అనంతరం వాలీ బాల్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బరుపాటి గోపి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కే సతీశ్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, కిషన్, రమణ, రవి, పద్మా, సుధాకర్, రాము, సుజిత్, జై రాకేశ్, రాహుల్ పాల్గొన్నారు.



శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హనుమకొండ జిల్లా టీఎన్జీవో నేతలు

## డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్‌ను కలిసిన టీఎన్జీవో అధ్యక్షుడు

హనుమకొండ, అక్టోబర్ 6 : డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ గడల శ్రీనివాసరావును హనుమకొండ జిల్లా టీఎన్జీవో నేతలు కలిశారు. వైద్య ఆరోగ్య శాఖలో వివిధ జోన్‌లలో పనిచేస్తున్న అర్హత గల సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్లు ఇచ్చినందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుషగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నాయకులు శనిగారపు శ్యామ్‌సుందర్, ఇట్టె కిరణ్‌రెడ్డి తదితరులున్నారు.

# ద్వితీయ శ్రేణి పట్టణాలకే భవిష్యత్

- రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కే తారకరామారావు
- మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ఐటీ కంపెనీ ప్రారంభం



మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ఐటీ కంపెనీని ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

మడికొండ, అక్టోబర్ 6 : రాబోయే రోజుల్లో ద్వితీయ శ్రేణి పట్టణాలకే భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్లగ్ అండ్ ప్లే కింద రాష్ట్రంలోని వరంగల్, నల్గొండ, ఖమ్మం, సిద్ధిపేట, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వనపర్తి, రామగుండంలో ఐటీ హబ్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. ఐటీ కంపెనీల కోసం కట్టడాలు, నిర్మాణాలు అవసరం లేకుండా కంప్యూటర్లు పట్టుకొచ్చి ఇక్కడి విద్యార్థులకు ఉపాధి కల్పిస్తే చాలు అని చెప్పారు. హైదరాబాద్ కార్పొరేట్‌కు దీటుగా ఇక్కడ ఐటీ భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మడికొండలోని ఐటీ పార్కులో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ఐటీ కంపెనీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన వెంట పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, సీపీ రంగనాథ్, క్వాడ్రంట్ సంస్థ వ్యవస్థాపకులు కంచరకుంట్ల వంశీరెడ్డి, గంగిపాముల భాస్కర్, పాలూరి రామ్ ఉన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ టాలెంట్ అనేది ఎవడబ్బ సొత్తు కాదన్నారు. 20ఏళ్ల కిందట దేశంలో డిజిటల్ రెవల్యూషన్ ప్రారంభమైందన్నారు. 145కోట్ల దేశ జనాభాలో 27ఏళ్లలోపు 50శాతం, 35ఏళ్లలోపు చూసుకుంటే 65శాతం ఉన్నారన్నారు. 1970–80లో జనాభా దేశానికి నష్టం చేకూరుస్తుందని అన్నారు. కానీ ఇప్పుడు అదే జనాభా అదే మానవ వనరులు దేశానికి అతిపెద్ద ఆయుధంగా మారిందని తెలిపారు. యువత మెదడుకు పదును పెడితే ఎన్ని అద్భుతాలైనా సృష్టించవచ్చని సూచించారు. సింగపూర్, జపాన్‌లలో భూమి లేదు, పంటలు పండించే పరిస్థితి లేదు, నీళ్లు లేకపోయినప్పటికీ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగాయని, ఇది కేవలం బ్రెయిన్ పవర్ మాత్రమేనని అన్నారు. 2015లో వంశీ కలిసినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ హబ్‌ల నిర్మాణం చేపట్టి ఐటీని విస్తరిస్తున్నట్లు చెప్పారు. మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక వచ్చిందని, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, ఐటీ హబ్‌లకు ట్రైన్ కనెక్టివిటీ కూడా వస్తే రానున్న రోజుల్లో హైదరాబాద్ వరంగల్‌కి పెద్ద తేడా ఉండదని పేర్కొన్నారు. నెల్లూరు, భీమవరంలో ఐటీ కంపెనీలను ప్రారంభించి అక్కడి యువతకు ఉపాధి కల్పించాలని, అవసరమైతే జగనన్నకు చెప్పి స్థలం ఇప్పిస్తానని అన్నారు. వంశీని స్ఫూర్తిగా తీసుకుని వరంగల్ ఎన్నారైలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వచ్చి క్యాంపస్‌లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. చాలా కంపెనీలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, స్థలం సేకరించి పెట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

క్వాడ్రంట్ ఐటీ కంపెనీ వ్యవస్థాపకుడు వంశీరెడ్డి మాట్లాడుతూ ఐటీ మంత్రి రామన్న యూఎస్ పర్యటనలో ఇచ్చిన ప్రోత్సాహంతోనే 2016లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు స్నేహితులు భాస్కర్, రామ్‌తో కలిసి క్వాడ్రంట్ ఐటీ కంపెనీని ప్రారంభించిట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కంపెనీలకు ధీటుగా ఇక్కడ భవనం నిర్మించినట్లు తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇండియన్స్ కేటీఆర్ గురించి మాట్లాడుతూ ఆప్‌కా కేటీఆర్ సాబ్ సీఎంకా ఆద్మీ నహీహై పీఎంకా ఆద్మీహై అంటారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, కార్పొరేటర్లు మునిగాల సరోజన, దాస్యం అభినవ్‌భాస్కర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.